క్లుప్తంగా

అవ్వా బాగున్నారా..?



జగిత్యాలరూరల్: అంతర్గాం గ్రామానికి గురువారం జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత వెళ్లారు. అక్కడ చాలామంది వృద్ధులు ఉండడంతో వారిని కలిశారు. పెన్షన్ల విషయంపై గతంలో కేసీఆర్ పాలనలోనే మంచిగుండే అంటూ వృద్ధులు చెప్పుకొచ్చారు.

ఉచిత వైద్యశిబిరం

మల్యాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కటుకం వినయ్ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ ఉచిత వైద్యశిబిరం నిర్వహించింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నీలం రవి వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సల్మాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రార్థన మందిరం తొలగించాలి

జగిత్యాలరూరల్: ధర్మారం గ్రామంలో సర్వే నంబరు 241లో నిర్మించిన అక్రమ ప్రార్థన మందిరాన్ని తొలగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గురువారం రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా ప్రార్థన మందిరాలు నిర్వహించారని, అన్యమత ప్రచారం చేస్తూ అక్కడున్న ప్రజలకు మత ప్రచారం చేస్తూ మత మార్పిడికి పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్, సహాయ కార్యదర్శి గాజోజు సంతోష్, హిందూవాహిని రాష్ట్ర సంపర్క్ వేముల సంతోష్, రమేశ్, రాగిల్ల సత్యనారాయణ, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

ఖాతాదారులకు బీమా సౌకర్యం

జగిత్యాలరూరల్: ఖాతాదారులకు మెరుగైన సేవలతోపాటు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జగిత్యాల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెల్మర్గన్ అన్నారు. సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన మామిడిపల్లి రాజు మృతిచెందగా.. అతడి భార్యకు ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును గురువారం అందజేశారు.

గీత కార్మికులకు టాపింగ్ టెస్ట్

ఇబ్రహీంపట్నం: డబ్బా గ్రామంలో గీత కార్మికుల గుర్తింపు కార్డు కోసం ఎక్సైజ్ అధికారులు టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. టాపింగ్ టెస్ట్ కోసం గీత కార్మికులు దరఖాస్తు చేసుకోగా.. గురువారం నలుగురు గీత కార్మికులు ప్రతిభ కనబరిచారని మెట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌ఐ సందీప్‌రావు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు నేరేళ్ళ సుభాస్‌గౌడ్, గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు ఎలుక అశోక్‌గౌడ్, నేరేళ్ళ సత్యంగౌడ్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ జాన్సన్, రాము, గీత కార్మిక సంఘ సభ్యులు అబ్బురి పెద్ద మల్లేష్‌గౌడ్, నేరేళ్ళ అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

కథలాపూర్: మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5.40లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, పులి హరిప్రసాద్ గురువారం తెలిపారు. మోడల్ స్కూల్‌కు వెళ్లే రోడ్డులో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు రూ.2.40లక్షలు, మోడల్ స్కూల్ హాస్టల్ వద్ద హైమాస్ట్ లైట్ కోసం రూ.లక్ష, మోడల్ స్కూల్‌లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కోసం రూ.2లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

మేడిపల్లి: భీమారం మండలంలోని పలు పాఠశాలల అభివృద్ధికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేశారు. రాజలింగంపేట ప్రాథమిక పాఠశాల మరమ్మతుకు రూ.3.50లక్షలు, రత్నాలపల్లె ప్రాథమిక పాఠశాలకు రూ.4.50లక్షలు, మన్నెగూడెం అంగన్వాడీ సెంటర్ మరమ్మతుకు రూ.1.50లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం

రాయికల్: పట్టణానికి చెందిన కంచరి రాజేశంకు అత్యవసరంగా రక్తం అవసరముండగా.. గురువారం ఆలూరు గ్రామానికి చెందిన మెక్కొండ రాంరెడ్డి, సురతాని మల్లారెడ్డి, ఆకుల లక్ష్మీనారాయణ, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, సోమిరెడ్డి మధుసూదన్, శివానందం సకాలంలో స్పందించి రక్తదానం చేశారు.

వైద్యులకు నివాళి

జగిత్యాల: కరోనా సమయంలో దేశవ్యాప్తంగా రోగులకు సేవలందిస్తూ ఎంతోమంది వైద్యులు మృతిచెందారని ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్ అన్నారు. కోవిడ్ బారిన పడి మృతి చెందిన వైద్యులకు గురువారం ఐఎంఏ హాల్‌లో నివాళి అర్పించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం సాఫ్ట్‌బాల్ జగిత్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో సాఫ్ట్‌బాల్ జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు. కరస్పాండెంట్ తిరుపతిరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం



కోరుట్ల: పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం గురువారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి రిపబ్లిక్ డే పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంస్కృతీసంప్రదాయాలు, క్రమశిక్షణకు సరస్వతీ శిశుమందిర్ మారుపేరని కమిషనర్ అన్నారు. కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రభంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, ప్రధానాచార్యులు గోపు వెంకటేశ్, సమితి సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య



రాయికల్: జగిత్యాలలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని వైస్ ప్రిన్సిపాల్ నారాయణరావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇటిక్యాల్‌లోని మోడల్ స్కూల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు రాజు, సాయి, మధుకర్, గోవర్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైట్ కలర్ డే వేడుకలు



రాయికల్: కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం వైట్ కలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తెల్లని దుస్తులు ధరించారు. డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు తెల్లని దుస్తుల ఆవశ్యకతపై వివరించారు.

కల్వకుంట్ల వర్సెస్ జువ్వాడి

- ఠాణాల్లో ఇరువర్గాల ఫిర్యాదులు
- కోరుట్ల సెగ్మెంట్‌లో పొలిటికల్ హీట్
- నలిగిపోతున్న అధికారులు

కోరుట్ల: రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ.. కోరుట్ల సెగ్మెంట్‌లో ప్రతిపక్ష పార్టీకి చెందిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే.. ఈ పరిస్థితుల్లో అడపాదడపా కోరుట్ల రాజకీయం వేడెక్కుతోంది. ఏడాది వ్యవధిలోనే ఇరువర్గాలు మాటామాట నుంచి తోపులాట వరకు చేరుకున్న వైనం గమనిస్తే రానున్న కాలంలో వివాదాలు ముదిరి తీవ్రస్థాయికి చేరుకోవడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఈ ప్రాంతంలో పని చేస్తున్న అధికార యంత్రాంగం ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న రాజకీయ ఆధిపత్య పోరులో నలిగిపోతుందన్న ప్రచారం జరుగుతోంది.

గ్రామసభల సాక్షిగా..

కోరుట్ల సెగ్మెంట్‌లో మూడు రోజుల క్రితం వరకు కొనసాగిన ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య సాగిన ఆధిపత్య పోరు స్పష్టమైంది. కోరుట్ల సెగ్మెంట్‌లోని మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణులే కాకుండా పార్టీ కీలక నేతలు పోరుకు సై అన్న రీతిలో వ్యవహరించడం గమనార్హం. ఈ సభలో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని బీఆర్‌ఎస్ వర్గాలు ఆరోపించగా.. ప్రజాపాలన సభల్లో అధికార పార్టీ నేతగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు సవ్యంగా పథకాలు అందుతున్నాయా..? లేదా అన్న అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత మాపై ఉందని కాంగ్రెస్ వర్గాలు చెప్పుకొచ్చాయి. ఈక్రమంలో ఆయా సభల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి తీరుగా మారింది. ఉన్నతాధికారులు సైతం గ్రామసభల్లో ఎక్కడ గొడవలు జరుగుతాయోనని భద్రతను పెంచిన వైనం గమనార్హం. సభలు నిర్వహిస్తున్న అధికారులు ఇరువర్గాల ప్రతినిధులు ఎక్కడ తమ సభలకు వస్తారో.. ఎక్కడ అంతరాయం నెలకొంటుందోనని హడలిపోయారు. సెగ్మెంట్‌లో కొన్నిచోట్ల జరిగిన గ్రామసభల్లో గొడవల అనంతరం ఇరువర్గాలు కలిసి ప్రజాపాలన లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేసిన వైనం ఆశించదగ్గ పరిణామం.



మల్లాపూర్ గ్రామసభలో గొడవ(ఫైల్)

రాజకీయ వేడి..

సాధారణంగా ఆది నుంచి కోరుట్ల సెగ్మెంట్‌లో ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన కాలంలో ఎప్పుడు రాజకీయ వాతావరణం వేడెక్కిన సందర్భాలు తక్కువ. కోరుట్ల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిసారి కాంగ్రెస్‌లోని వర్గాల గొడవలతోపాటు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల వివాదాలు నెలకొనడం సహజమే. ఆ తరువాత ఐదేళ్ల కాలం పాలన సజావుగా సాగడం ఆనవాయితీ. ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కోరుట్లలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గెలవడంతో.. సెగ్మెంట్‌లోని కీలక అధికారులు, ఇతర వర్గాలు ఇరువర్గాలు ఒత్తిడి మధ్య నలిగిపోతున్నాయి. ఎవరి చెంతకు వెళ్తే ఎక్కడి నుంచి ముప్పు వస్తుందోనని బెదిరిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజాపాలన గ్రామసభల్లో గొడవలు జరగడం.. ఈ గొడవలు ఒక వర్గంపై మరో వర్గంవారు ఠాణాల్లో ఫిర్యాదులు చేసుకునే స్థాయికి వెళ్లడం మరింత కలవరపెడుతోంది. రాజకీయ లబ్ధిని విస్మరించి ప్రజాసంక్షేమం విషయంలో ఇరు వర్గాలు కలిసికట్టుగా ముందుకు కదిలితే బాగుంటుందన్న వాదనలు వినవస్తున్నాయి. లేకుంటే ముమ్ముందు కోరుట్ల సెగ్మెంట్ రాజకీయం మరింత వేడెక్కి అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడే అవకాశాలున్నాయడంలో సందేహం లేదు.



సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో 2021 జూన్ నెలలో అంగన్‌వాడీ భవనం రూ.10.50లక్షలతో పూర్తి చేశారు. ఈ భవనాన్ని జూన్ 29, 2021న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు 15 నుంచి 20 మంది చిన్నారులు ప్రీప్రైమరీ పాఠశాలకు హాజరవుతున్నారు. ప్రస్తుతం భవనం స్లాబ్ పెచ్చులూడి కింద పడటంతో.. విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు ఆందోళన చెందుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
విశ్వేందర్, ఏఈ, పీఆర్, సెల్ నంబర్: 8367363852

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మహాత్మాగాంధీకి నివాళి

జగిత్యాలటౌన్: తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అహింసామార్గాలను అనుసరిద్దామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు హన్మంతరెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాశ్‌రావు, రాజ్‌గోపాలచారి, రాగిల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దామెర సుధాకర్‌రావ్ ఆయన త్యాగాలను గుర్తు చేశారు. నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాలటౌన్: నివాళి అర్పిస్తున్న సీనియర్ సిటిజన్లు

మల్యాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, శనగరపు తిరుపతి, ఎండీ ఇమామ్, మ్యాక లక్ష్మణ్, వీరబత్తిని ప్రసాద్, నక్క అనిల్, హరినాథ్ పాల్గొన్నారు.



ధర్మపురిలో..

మెట్‌పల్లిరూరల్: వేంపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు శేఖర్, స్వామి, గంగాధర్, బాపురెడ్డి, ధర్మరాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయించు.. పోలీసులతో దబాయించు

- అబద్ధాలతో బుకాయించు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన
- బేషరతుగా అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- మల్లాపూర్, రాఘవపేటలో బీఆర్‌ఎస్ యువతకు సంఘీభావం

మల్లాపూర్: అక్రమ కేసులు బనాయించు.. పోలీసులతో దబాయించు.. అబద్ధాలతో బుకాయించు అన్న చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోందని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఇటీవల అట్రాసిటీ కేసులు నమోదైన మండలకేంద్రంతోపాటు రాఘవపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులకు సంఘీభావం ప్రకటించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కాంగ్రెస్, బీజేపీ నాయకులతో స్నేహపూర్వకంగా ఉంటూనే కల్యాణలక్ష్మీ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించేవారని, కాంగ్రెస్ పాలనలో మాత్రం బీఆర్‌ఎస్ నాయకుల ఇళ్లకు పోలీసులను పంపించి వేధిస్తోందని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కార్యకర్తల మధ్య చిచ్చుపెట్టొద్దని సూచించారు. హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై ప్రజలపక్షాన బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఐదుసార్లు ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్యాక్స్ చైర్మన్ వెంపేట నర్సారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు హాజరై క్రీడాకారులతో ముచ్చటించారు.



బండి లింగస్వామి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



పెంబట్లలో గాంధీ విగ్రహం వద్ద నాయకులు

సారంగాపూర్: ఆరు గ్యారంటీలు, 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజుల పాలన గడచినా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొల్ముల రమణ అన్నారు. గురువారం పెంబట్లలో గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. విండో మాజీ చైర్మన్ సాగి సత్యంరావు, మెరుగు రాజేశం, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, బీర్‌పూర్ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు.

రాయికల్: పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు బర్కత్ మల్లేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, నాయకులు ఎనుగందుల ఉదయశ్రీ, రత్నాకర్‌రావు, స్పందన తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసగించిందని బీఆర్‌ఎస్ మండల నాయకులు విమర్శించారు. సుద్దపల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, రమణారెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

మెట్‌పల్లి: బోయవాడకు చెందిన పారిపెల్లి శ్రీకాంత్(28) అనే యువకుడు అదృశ్యం కాగా.. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. శ్రీకాంత్ సంగారెడ్డి జిల్లాలోని ఓ కళాశాలలో ఎంటెక్ చదువుతున్నాడు. కొన్ని రోజులుగా డిప్రెషన్‌లో ఉన్న అతడిని కుటుంబ సభ్యులు బుధవారం ఇంటికి తీసుకొచ్చారు. అందరూ నిద్రలో ఉండగా గురువారం తెల్లవారుజామున ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మనుమయ సంఘ సభ్యులపై కేసు

మెట్‌పల్లి: పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ మాజీ అధ్యక్షుడు కొడిమ్యాల వెంకటస్వామి ఇంటిపై దాడి చేసిన సంఘం అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్యతోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. సంఘానికి రూ.2లక్షలు వెంకటస్వామి బకాయి లేకపోయినా.. ఆ మొత్తాన్ని చెల్లించాలంటూ కొంతకాలంగా చంద్రయ్య ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. బుధవారం కొందరి సభ్యులతో కలిసి వెంకటస్వామి ఇంటికెళ్లి దాడి చేశారు.

యువత చెడుదారిలో వెళ్లొద్దు

మల్లాపూర్: యువత, విద్యార్థులు చిన్న వయసులోనే వ్యసనాలకు బానిసగా మారి చెడుదారి పట్టొదని మల్లాపూర్ ఎస్సై రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో జగిత్యాల పోలీస్ ఆధ్వర్యంలో కళాజాత బృందంతో కలిసి విద్యార్థినులకు షీ టీమ్స్, సైబర్ క్రైమ్స్, డయల్ 100పై అవగాహన కల్పించారు.

కలాం ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలి

ధర్మపురి: అబ్దుల్ కలాం ఆశయాలకనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ మేనేజర్ శ్రీనివాస్ ఆచార్య అన్నారు. ధర్మపురిలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు దేశభక్తి, మానవత, నైతిక విలువలు, సమాజం, కుటుంబ బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

నూతన స్తంభం ఏర్పాటు

కోరుట్ల రూరల్: సంగెం శివారులోని రామస్వామి గుట్ట ఎదుట విరిగిన స్తంభం తొలగించటం లేదనే సాక్షి కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలి

జగిత్యాల: వార్షిక పరీక్షలకు ఇంటర్ విద్యార్థులను సిద్ధం చేయాలని ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి నారాయణ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రూపొందించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. విద్యార్థుల అభ్యాసన తీరుపై తల్లిదండ్రులతో తరచూ మాట్లాడాలన్నారు.



మూటపల్లి గ్రామస్తుల ఆందోళన

రాయికల్: మూటపల్లి గ్రామంలో అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయానికి తరలివచ్చి ధర్నా నిర్వహించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు.

బాధిత కుటుంబానికి రూ.5లక్షల ప్రొసీడింగ్

ధర్మపురి: బాధిత కుటుంబానికి గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా రూ.5లక్షల విలువ గల ప్రొసీడింగ్‌ను అందజేశారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన పులిశెట్టి రాజన్న అనే వ్యక్తి కొంతకాలం క్రితం గల్ఫ్ దేశంలో మృతిచెందాడు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి గల్ఫ్ పాలసీ ద్వారా మంజూరైన ప్రొసీడింగ్‌ను మృతుడి భార్య లక్ష్మికి ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

శివపార్వతుల కల్యాణ వేదికకు భూమి పూజ

రాయికల్: పట్టణంలోని శివాలయ ఆవరణలో శివ సేవకుల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో గురువారం శివ పార్వతుల కల్యాణ వేదిక, సహస్ర దీపాలంకరణ మండప నిర్మాణాలకు భూమి పూజ చేశారు. దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శివ సేవకులు ఎనుగందుల రమేశ్, ఎర్ర సుమన్, సతీశ్, శరత్, దేవాదాస్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న శివ సేవకులు

కుష్ఠు నివారణకు కృషి చేయాలి

జగిత్యాల: కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ అన్నారు. గురువారం లెప్రసీ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో ప్రపంచ కుష్ఠు వ్యాధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కుష్ఠు వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. వైద్యాధికారి అనిల్‌కుమార్, సీహెచ్‌వో విజయభాస్కర్, పీహెచ్ఎన్‌వో హేమలత, ఎంపీహెచ్ఈవో కృపాకర్, ఎన్‌వో మౌనిక, ఫార్మసిస్ట్ శైలజ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మల్యాలతో విడదీయరాని అనుబంధం

మల్యాల: మండలంతో తనకు విడదీయరాని అనుబంధముందని, తన రాజకీయ భవిష్యత్‌కు పునాది పడిందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కొక్కుల నాగభూషణం తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా.. గురువారం పరామర్శించారు. జీవన్‌రెడ్డి వచ్చారనే విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, స్థానికులు జీవన్‌రెడ్డిని కలిశారు. మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మంద నాంపెల్లి, వీరబత్తిని ప్రసాద్, రామగిరి మురళి, కొక్కుల సుధాకర్ పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ

ధర్మపురి: ప్లాస్టిక్ వస్తువులను విక్రయించొద్దని దుకాణాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం తనిఖీలు చేపట్టారు. ధర్మపురి పట్టణంలోని వివిధ దుకాణాల్లో తనిఖీ చేశారు. ప్లాస్టిక్ విక్రయిస్తున్న పలువురు దుకాణదారులకు జరిమానా విధించారు. గంగాధర్, మహేశ్, వెంకటేశ్ తదితరులున్నారు.